# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

| సంపుటి : 2 | సంచిక : 276 | శుక్రవారం | 28 - 02 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in |


## నీటి కేటాయింపులపై కీలక సూచనలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. శ్రీశైలం నాగార్జునసాగర్లలో ఉన్న నీటిని రెండు తెలుగు రాష్ట్రాలు వివాదాలు లేకుండా సామరస్య పూర్వకంగా పంచుకోవాలని బోర్డు దిశా నిర్దేశం చేసింది. మొదటగా తాగునీటి అవసరాలకు ప్రయారిటీ ఇవ్వాలని రెండు రాష్ట్రాలకు బోర్డు సూచించింది. పంటల సాగు కీలక దశలో ఉన్నందున.. అవసరానికి అనుగుణంగా వృథా కాకుండా నీటిని వాడుకోవాలని తెలిపింది. ఎవరికి ఎంత నీటి అవసరం ఉంటుందో ప్రతి 15 రోజులకు ఒకసారి భేటీ కావాలని బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం సాగర్ నుంచి ఏపీ 7వేల క్యూసెక్కులు, తెలంగాణ 9వేల క్యూసెక్కుల వాటర్ డ్రా చేసుకుంటున్నట్లు పేర్కొంది. శ్రీశైలం నుంచి 2, 200 క్యూసెక్కుల నీటిని ఏపీ తీసుకుంటుంది. శ్రీశైలం నుంచి తెలంగాణ కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 2,400 క్యూసెక్కులు డ్రా చేసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. రెండు ప్రాజెక్టులలో ఉన్న 70 టీఎంసీలను సమ్మర్ వరకు పొదుపుగా వాడుకోవాలని కృష్ణానది యాజమాన్య బోర్డు సూచనలు చేసింది.




# ఎమ్మెల్సీలుగా.. గెలుపెవరిది?

- ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ముగిసిన పోలింగ్
- రెండు ఉపాధ్యాయ, ఒక్క పట్టభద్రుల ఎమ్మెల్సీలకు పోలింగ్ ..
- వచ్చే నెల మార్చి3న ఓట్ల లెక్కింపు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో హోరాహోరిగా ప్రచారం చేశారు.. గెలుపు కోసం ఎవరి ధీమా వారికే ఉన్నదే..చేప్పవచ్చు.. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను లెక్కిస్తారు. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహించడంతో ఫలితాలు వెల్లడించడానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. మొత్తం మూడు స్థానాలకు పోలింగ్ జరిగినప్పటికీ.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి ఆకర్షిస్తోంది. మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ జరిగింది. ఎవరు గెలిచినా మూడో ప్రాధాన్యత ఓటుతోనే గెలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 56 మంది అభ్యర్థులు ఉన్నా.. నాలుగు, మూడు స్థానాల్లో నిలిచే అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియతోనే విజేత తేలే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇంతకీ పోలింగ్ ముగిసింది. విజేత ఎవరనేదానిపై ఎవరి అంచనాలు వారివి. ఓటింగ్ సరళి ఆధారంగా ఎవరికి విజయవకాశాలు ఎక్కువుగా ఉన్నాయో తెలుసుకుందాం.

**గెలుపు అవకాశాలు ఎవరికంటే..**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటినుంచి బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ ప్రచారం నిర్వహించింది. బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి పోటీచేశారు. ఈ ఇద్దరూ విజయంపై ధీమాగా ఉన్నారు. పార్టీ కేడర్తో పాటు ఆర్థికంగా బలవంతులు కావడంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటికీ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనేది ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. తుది ఫలితం ఎలాఉన్నా.. మొదటి మూడు స్థానాల్లో మాత్రం నరేందర్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ నిలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ ముగ్గురిలో రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లు అధికంగా పొందిన అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో బీసీ వాదం గట్టిగా వినిపించింది. బీసీ సామాజికవర్గానికి చెందిన పట్టభద్రులు తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా .. ■ మిగతా 3లో..

## ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయి..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**



పెండింగ్లో ఉన్న పలు ప్రాజెక్టులపై తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎమ్మా ర్ ప్రతినిధుల సమావేశం అయ్యారు. ఈ సమా వేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో ఎ మ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్లో యూఏ ఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి హాజరయ్యారు. వివిధ కేసులతో పెండింగ్లో ఉన్న తమ ప్రాజె క్టుల వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ ప్రతినిధులు కోరారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయికు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుందని గుర్తుచేశారు. ఏపీఐఐ సీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమా లు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పా రు. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయని.. ■ మిగతా 6లో..

## బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకో..

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. (గురువారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనని హెచ్చరించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు అయినా తాను అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని రేవంత్రెడ్డికి సవాల్ చేశారు. చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రోకు సంబంధించి మొన్న ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తు న్నారని దుయ్యబట్టారు. మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని.. ఆ నెపం తన మీదకు నెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకర మని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

## ఏజెన్సీలకు ఎప్పుడైనా పెనాల్టీలు వేశారా?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ జరుపుతోన్న విచారణ గురువారం కాస్తా వాడి వేడిగా సాగింది. ఈ కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్సీలు నల్ల వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు, హరి రామ్, సీడీఓ మాజీ సీఈ నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. తొలుత నల్ల వెంకటేశ్వర్లను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్.. క్రాస్ ఎగ్జామిన్ చేశారు. ఆ క్రమంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారే జీల లొకేషన్ ఎందుకు మార్చారంటూ ఆయన్ని పీసీ ఘోష్ ప్రశ్నించారు. దీంతో నల్లా వెంకటేశ్వర్లు సమాధానమిస్తూ.. గ్రావిటీ కెనాల్ పొడవు తగ్గించడం, కెపాసిటీ పెంచడం, అటవీ భూముల సేకరణ తగ్గించడం, ఎత్తిపోతలు, విద్యుత్ భారం తగ్గించడానికి బ్యారేజిల.. ■ మిగతా 6లో..





అభివృద్ధి కార్యక్రమాలపై

## రేవంత్ రెడ్డికి వినతి

**–రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు అంశాలపై, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీ హిల్స్లోని గురువారం వారి నివా సంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని పరిశీలించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిపై నిర్ణయం తీసుకుంటానని చిన్నారెడ్డి కి హామీనిచ్చారు. మార్చి 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో.. ■ మిగతా 3లో..

## తెలంగాణకు అన్యాయం చేశారు..?



- హరీష్రావు మాటలన్నీ పూర్తిగా అబద్దాలు : మంత్రి ఉత్తమ్
- 30 టీఎంసీల నీళ్లు వచ్చేవని ప్రజలకు అబద్ధాలు చెప్పారు
- కేసీఆర్ హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారు : మంత్రి ఉత్తమ్
- హరీష్రావుపై మంత్రి ఉత్తమ్ ఫైర్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

మాజీ మంత్రి హరీష్రావు మాటలు పూర్తి అబద్దాలు, గోబెల్స్ ప్రచారమేనని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి విమర్శించారు. ఎస్–ఎల్బీసీ టన్నెల్ ద్వారా 30 టీఎంసీల నీళ్లు వచ్చేవని.. కానీ బీఆర్ఎస్ హయాంలో పనులు పూర్తి చేయకుండా వదిలిపెట్టారని మండిపడ్డారు. ఆ పనులు పూర్తి చేసి ఉంటే నల్గొండలో నాలుగు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని... ఎవరినీ తమ ప్రభుత్వం అడ్డుకోవడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పున ప్రారంభిస్తామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపారుదల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని విమర్శించారు. తాము ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. కేసీఆర్ హయాంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. వాళ్ల ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. హరీష్రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడారా అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ అడిగే నాథుడే లేరన్నారు. ■ మిగతా 6లో..



## ఇదెక్కడి ప్రజా పాలన..?

**నాగర్కర్నూల్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటన జరిగి ఆరు రోజులైనా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ రాలేదు.. ఎందుకింత బాధ్యతారాహిత్యం..? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రావు ప్రశ్నించారు. ఎస్–ఎల్బీసీ టన్నెల్ వద్ద హరీశ్రావు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా? అని రేవంత్ రెడ్డిని హరీశ్రావు నిలదీశారు. బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. టన్నెల్లోకి వెళ్లేందుకు మాకు అనుమతి ఇవ్వలేదు. సహాయ చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ప్రజాప్రతినిధులం మంత్రిని కలవకూడదా..? ప్రమాదానికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడకూ డదా..? ఇదెక్కడి ప్రజా పాలన..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్రావు నిలదీశారు. ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమే. 8 మంది ప్రాణాలు.. ■ మిగతా 3లో..

# సామాజిక స్పృహతో పని చేసే టిపిఎస్ యుటిఎఫ్‌దే విజయం!



**సత్తుపల్లి ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా,వేంసూరు అధ్యయనం, అధ్యాపనం,సామాజిక స్పృహ లక్ష్యంతో ఏర్పడి పని చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ సంఘానిదే వుమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల 2025 ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపని మండల అధ్యక్ష కార్యదర్శులు గుత్తా చంద్రశేఖర్,బౌరోజు ఈశ్వరా చారిలు ధీమా వ్యక్తంచేశారు. గురువారం పోలింగ్ సందర్భంగా 121 వ నంబర్ పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఏర్పాటు చేసిన ఆ సంఘం శిబిరం వద్ద నేటి ప్రజావాణి ప్రతినిధి మల్లూరు చంద్రశేఖర్ అడగగా నేతలు వారి మనోభావాలు తెలిపారు. అలుపెరగని పోరాటాలు చేసిన, చేస్తున్న ఉపాధ్యాయుల జెండా యు.టి.ఎఫ్ ఎర్రజెండా అని జిల్లా కార్యదర్శి కోలేటి నిర్మల కుమారి అన్నారు.రాష్ట్రంలో రెసిడెన్సీ పాఠశాలల,కళాశాలల అధ్యాపకుల ,అధ్యాపకేతర సిబ్బంది సమస్యలపై పాలకులపై రాజీ లేని పోరు సలిపిన యోధుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపు ఉపాధ్యాయుల, సమస్త ప్రజల విజయమన్నారు. మార్చి 3 వ తేదిన జరిగే లెక్కింపులలో అలుగుబెల్లి గెలుపు ఖాయమని అన్నారు.త్యాగాలతో నిర్మించిన యు.టి.ఎఫ్ సంఘం గెలుపుతోనే ఉపాధ్యాయులు సంక్షేమం సాధ్యమని సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ లు అన్నారు.ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉపాధ్యాయులు సమస్యలపై కూడా పని చేస్తున్న సంఘం కేవలం యుటిఎఫ్ మాత్రమేనని తెలిపారు. శిబిరాన్ని సందర్శించిన రాష్ట్ర కార్యదర్శి గోదా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మాకే ఎక్కువ ఓట్లు పోలయ్యాయన్నారు.మొదటి ప్రాధాన్యత ఓటుతోనే అలుగుబెల్లి నర్సిరెడ్డి మరో సారి గెలవబోతున్నారని గోదా తెలిపారు. జిల్లా కార్యదర్శి జి.ఎస్.ఆర్.రమేష్ పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో నేతలు కామ సాని శ్రీనివాసరెడ్డి,తాటికింది శేష, దీన్ దయాళ్ రెడ్డి,జెడ్ భాస్కర్, రాధాకృష్ణ, సత్యవాణి,నరేష్,సలీం,రమేష్,రాఘవులు,కొండేటి ప్రసాద్,మోరం పూడి వెంకటకృష్ణారావు,టి. పిటిఎఫ్‌నేతలు రామకృష్ణ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ శాతం
# నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
ఖమ్మం జిల్లా,సతుపల్లి మండలంలో గురువారం జరిగిన నల్గొండ, వరంగల్, ఖమ్మం వుమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు శాతం అలుగుబెల్లి నర్సిరెడ్డి గారికి పడతాయని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు జరిగింది.మొత్తం 277 ఓట్లకు గాను 259 ఓట్లు పొలైనాయి 93.5శాతం గా నమోదు అయింది. టీస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘాలు బలపర్చిన అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఎక్కువగా నమోదు అయిందని తెలిపారు. పోలింగ్ శిబిరంలో టీస్ యూటీఎఫ్ రాష్ట్ర జిల్లా బాధ్యులు జీవీ నాగమల్లేశ్వరరావు, రాందాస్, డి. ఉమామహేశ్వర రెడ్డి టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి, బెజవాడ శ్రీను టీ స్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, కె వెంకటేశ్వరరావు, టీపీటీఎఫ్ మండల బాధ్యులు బి నరసింహా రావు, సీనియర్ బాధ్యులు జె. మురళీమోహన్, జీఎస్ఆర్ రమేష్, కె. చక్రపాణి మండల కార్యదర్శులు, మధుసూధన్ రావు, ఐ. నాగేశ్వరరావు, సూరయ్య, రవీంద్రనాథ్, అశోకచక్రవర్తి, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొప్పిసెట్టి సురేష్, కృష్ణారావు, పి సత్యనారాయణ, సిపిఎం నాయకులు పాండు, ఝాన్సీ, రాజబాబు, సర్వేశ్వరరావు ఎన్నికల ఏజెంట్స్‌గా బాల కేశవరావు, మట్టపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ
# సభ్యులు ఈవి రమేష్

**సత్తుపల్లి ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట మధ్య మార్గం మందలపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని దగ్గర ఉండి హాస్పటల్‌కి పంపి మానవత్వం చాటుకున్న బిజెపి నాయకులు అశ్వారావుపేట బీజేపీ పార్టీ ఎన్నికల ఏర్పాటు పరిశీలనకు వెళుతున్న సమయంలో రోడ్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఫోన్ నుండి వారి కుటుంబ సభ్యులకు సమాచరం తెలియచేసి,108 కు సమాచారం ఇచ్చి బాధితుని హాస్పటల్ కు పంపించిన తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వీ రమేష్

# ఏటీఎం కార్డుల తరహాలో రేషన్ కార్డులు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్దమైంది. కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల ద్వారా 1.50 లక్షల అప్లికేషన్లు వచ్చాయని సివిల్ సప్లయ్స్ అధికారులు వెల్లడించారు. కులగణన సర్వే, గతంలో వచ్చిన అప్లికేషన్లు అన్నీ కలిపి ఈ సంఖ్య 10 లక్షలకు చేరినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల మార్పుల కోసం 20 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని సమాచారం. మార్చి 1న లక్ష కొత్త కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఉమ్మడి జిల్లాలను మినహాయించి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.అయితే కొత్త రేషన్ కార్డులు గతంలో మాదిరి కాకుండా.. స్మార్ట్ కార్డుల రూపంలో ఇవ్వాలని భావిస్తోంది. ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేక చిప్, యూనిక్ నెంబర్‌తో కార్డులు మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. కార్డుల తయారీ కోసం షార్ట్ టెండర్ పిలిచే పనిలో సివిల్ సప్లయ్ అధికారులు నిమగ్నమయ్యారు. కార్డు నమూనా అప్రూవల్‌కోసం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు ఫైల్ పంపినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి నుంచి గ్రీన్‌సిగ్నల్‌రాగానే కార్డుల ప్రింటింగ్ ప్రక్రియను మె?దలుపెట్టనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షలకు పైగా పాత రేషన్ కార్డు లబ్ధిదారులు ఉండగా.. వారితో పాటుగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి కార్డులు ఇవ్వనున్నారు.పాతవి, కొత్తవి అన్నీ కూడా స్మార్ట్ చిప్‌తో కూడిన కార్డులు ఇవ్వాలని భావిస్తోంది. ఈ స్మార్ట్ రేషన్ కార్డుపై ఎవరి ఫొటోలు



ఉండవని.. కేవలం ఆధార్ తరహాలో యూనిక్ నెంబర్ మాత్రమే ఉంటుందని సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ అధికారులు చెబుతున్నారు. ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేక చిప్‌తో ఉండే ఈ కార్డును తయారు చేయనుండగా.. స్వైప్ చేస్తే పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) మెషిన్‌లో లబ్ధిదారుల పేర్లు, ఆధార్ నెంబర్లు, అడ్రస్, ఇతర వివరాలు డిస్ ప్లే కానున్నాయి. యూనిక్‌నెంబర్ ఎంటర్ చేసినా, కార్డును స్వైప్ చేసినా పీఓఎస్ మెషిన్‌లో వివరాలు వచ్చేలా రూపొందిస్తున్నారు. ఈ స్మార్ట్‌కార్డుతో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేస్తున్నారు.



## అనునిత్యం ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహనతో
# పోరాటాలు చేసే శ్రీపాల్ రెడ్డిదే విజయం

**సత్తుపల్లి, ఆర్‌సి తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా వేంసూరు మండలం వుమ్మడి ఖమ్మం నల్లగొండ వరంగల్ జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ 2025 ఎన్నికలలో పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో పోటీ చేసిన శ్రీపాల్ రెడ్డి దే విజయమని మండల అధ్యక్ష కార్యదర్శులు చింతా కృష్ణయ్య,గడ్డం రాజశేఖర్ రెడ్డి లు ధీమా వ్యక్తం చేశారు. వేంసూరులో 121 నంబర్ పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మండలంలో మొత్తంగా 65 ఓట్లు వున్నాయని తెలిపారు. ఈ శిబిరంలో: జిల్లా బాధ్యులు కంకట వెంకటేశ్వరరావు, ఐ.సి.హెచ్.వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాధ్యులు పి.మహేశ్వర రెడ్డి,బి.సుధాకర్ రెడ్డి,కాసాని రామారావు,సుజ్ఞాన్ రాజు,గౌరవాధ్యక్షులు జి.రాములు,తాటిచర్ల నారాయణ, కె.రవిక్రిష్ణ, బజ్జూరి సత్యనారాయణ, దుళ్ల వెంకటేశ్వరరావు, కె.రత్నరాజు లు పాల్గొన్నారు.

# ఆజాద్ చూపిన పోరు మార్గంలో యువత పయనించాలి




**- మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు)**

**సత్తుపల్లి ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా,వేంసూరు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో చంద్రశేఖర్ ఆజాద్ చూపిన తెగువ మరువలేనిదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ, యు.టి.ఎఫ్.,రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆజాద్ 94 వ వర్ధంతి సభను నిర్వహించగా పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ సాయుధ పోరాటంతోనే స్వాతంత్రం సిద్ధిస్తుందని నమ్మి అనుసరించిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లతో కలసి పని చేసిన యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అని ఆజాద్ చూపిన పోరు మార్గంలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు.నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పని చేయాలని కోరారు.ముందుగా ఆజాద్ చిత్రపటానికి యు.టి.ఎఫ్. జిల్లా నేత జి.ఎస్.ఆర్. రమేష్ పుష్పాలు వేసి నివాళు లర్పించారు.దిక్కులు పిక్కటిల్లేలా ఆజాద్ ఆశయాలు సాధిస్తామని నినదించారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు అర్వపల్లి జగన్మోహన్ రావు, గుత్తా చంద్రశేఖర్,బి ఈశ్వరాచారి, నిర్మలకుమారి,శేషు, శ్రీనివాసరెడ్డి, దీన్ దయాళ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం..

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్‌లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్ట్లు తెలిపారు. జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు.సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా, అందులో 2218 మంది పురుష ఓటర్లు, 1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత నల్గొండలో ఉన్న రిసెప్షన్





కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.

# ప్రశాంతంగా కొనసాగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతుందని పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కాలేజీలో జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు సురక్షితంగా తరలించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా
# సహకార సంఘం

**- అధ్యక్షులు తక్కెళ్లపాటి గోపాలకృష్ణయ్య!**

**సత్తుపల్లి ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా, వేంసూరు రైతుల సంక్షేమమే ధ్యేయంగా వేంసూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పని చేస్తుందని అధ్యక్షులు తక్కెళ్ళపాటి గోపాలకృష్ణయ్య తెలిపారు.గురువారం సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘం ఎన్నికలను పొడిగించినదుకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సమావేశంలో మోరంపూడి వెంకటేశ్వరరావు,జాబిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం తీర్దాల సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ స్వామి వారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది వినోద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన న్యాయవాది వినోద్ కుమార్ కు హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది హంసు వర్మ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం న్యాయవాది వినోద్ జన్మదిన సందర్భంగా... మర్యాదపూర్వకంగా కలిసి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. నా జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి వినోద్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్ మహేష్, మల్లికార్జున్, గుండెల ఆంజనేయులు, బండి రాజు, దయ్యాల దాసు, అంజన్న, సంగీత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి..



- పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
- ప్రతి రోజూ కనీసం ఒక గంట సేపు క్రీడల్లో పాల్గొనాలి
- విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి
- ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, లక్ష్య సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ, హాల్, కిచెన్, భోజనశాల, ప్రహారీ గోడ, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాబోయే ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధమవుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి గదిలోకి వెళ్లి, విద్యార్థులను పరీక్షల సన్నద్ధత పై చైతన్యపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్‌గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయం లేచి చదువుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ ఇస్తున్నది, ఎలా ఉంది రుచికరంగా ఉంటుందా అడిగి తెలుసుకున్నారు. కరివేపాకు పారవేయకుండా భోజనంతోపాటు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా కనీసం ఒక గంట సమయం క్రీడలకు కేటాయించాలని, క్రీడ లు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గు తుందని అన్నారు. క్రికెట్, ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, వాలీబాల్ క్రీడలు ఆడేందుకు అవసరమైన కిట్లను శుక్రవారం వరకు గురుకులానికి అందజేయడం జరుగుతుం దని అన్నారు. విద్యలో రెగ్యులర్‌గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. భయాన్ని జయించాలని, ఇందుకు ముందస్తు సన్నద్ధత, సానుకూల దృక్పథం ఉంటే భయం ఉండదని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల అంతా కలియ తిరిగి తెలంగాణ కావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ బ్లాక్స్, 2 హాల్స్, గ్యాప్స్ ఉన్న ప్రహారీ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపిడివో రమేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఇదెక్కడి ప్రజా పాలన..?

మొదటిపేజీ తరువాయి
కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా..? కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి నోరెత్తడం లేదు. కృష్ణా జలాలపై మేము నిలదీసిన తర్వాత కేఆర్ఎంబీ వద్దకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# ఎమ్మెల్సీలుగా.. గెలిచేదెవరు..?

మొదటిపేజీ తరువాయి
గెలిపించుకోవాలని డిసైడ్ అయితే మాత్రం ప్రసన్న హరికృష్ణ మొదటి లేదా రెండో ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం ఉంది. కాంగ్రెస్ టికెట్ ఆశించి.. టికెట్ రాకపోవడంతో బీఎస్పీ నుంచి బరిలోకి దిగిన ప్రసన్న హరికృష్ణ వైపు పట్టభద్రులు మొగ్గుచూపారనే ప్రచారం ఎక్కువగా జరుగుతోంది. ప్రధానపోటీ మాత్రం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ మధ్య ఉండొచ్చని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మూడోస్థానానికి పరిమితమయ్యే ఛాన్స్ ఉందనే చర్చ జరుగుతోంది.

## అభివృద్ధి కార్యక్రమాలపై
# రేవంత్ రెడ్డికి వినతి

మొదటిపేజీ తరువాయి
పర్యటించనున్నట్లు డా.జి.చిన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తిలో తనతోపాటు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారని, ఆ తరువాత వనపర్తి జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల, కార్యక్రమాలలో పాల్గొని అనంతరం జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతారని డా.జి.చిన్నారెడ్డి వివరించారు.

# యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ యం. శ్రీనివాస్ గారు తీర్పును వెలువరించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తలింగయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. 2020 సంవత్సరంలో పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన యువతి హత్య కేసును అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జ్‌షీట్‌ను సమర్పించగా వాదోపవాదనలు విన్న న్యాయాధికారి యం.శ్రీనివాస్ గురువారం నిందితుడు బోల్లేడు నితిన్ 20 సం, (సత్తుపల్లి) కు జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధించినట్లు సిఐ వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా పని చేసిన అప్పటి సిఐలు సురేష్ కుమార్, రవికుమార్, కరుణకర్, ప్రస్తుత సిఐ ముత్తులింగయ్య, పెనుబల్లి ఎస్సై వెంకటేశ్ ను ఏ పి పి అబ్దుల్ బాషా, కోర్టు కానిస్టేబుల్ గిరి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# ప్రశాంతంగా కొనసాగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు...



- పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు... కట్టుదిట్టమైన భద్రత చర్యలు...
- పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్..

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతుందని, పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలోని రిక్కబజార్ స్కూల్ జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. పోలింగ్ ముగిసిన ఆనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు సురక్షితంగా తరలించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 7 గురు ఏసీపీలు, 16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు 470 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తుకు విధులు నిర్వహిస్తున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న కేశినేని శివనాథ్ దంపతులు

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని పటమట రైతు బజార్ వద్ద గల కోనేరు బసవపున్నయ్య చౌదరి హై స్కూల్ లో కేశినేని శివనాథ్, సతీమణి కేశినేని జానకి లక్ష్మి తో కలిసి సాధారణ ఓటర్స్ లాగా క్యూ లైన్ లో నిలబడి ఓటు వేశారు. ఎన్నికల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లును పరిశీలించిఎంపీ కేశినేని శివనాథ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నికల అధికారులను కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి






- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో ప్రజలకు అండగా ఉంటాం
- కుక్కల బెడద సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు
- ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ లబ్ధిదారులు నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం, రేపల్లెవాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రణాళిక వివరాలను కలెక్టర్ లబ్ధిదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామంలో రైతులు ఎటువంటి పంటలు పండించుకుంటున్నారు, దిగుబడి ఎంత వస్తుంది, గ్రామాల్లో ఇతర సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ఎలా కట్టుకోవాలి అనే స్వేచ్ఛ పూర్తిగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిందని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పూర్తి స్థాయిలో సమర్థతతో వినియోగిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రణాళిక, ఎంత ఇసుక అవసరం, ఎంత సిమెంట్, ఇటుక కావాలి మొదలగు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే మేస్త్రీలు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని, నాణ్యతతో కూడిన పరికరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసేలా చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఏన్కూరు మండల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జరుగుతుందని, అక్కడ చూసి అవసరమైన వారు నేర్చుకోవాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును దుర్వినియోగం చేసుకోకుండా నాణ్యతతో ఇండ్లు నిర్మించుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మనం కట్టుకునే ఇంటిలో చార్జింగ్ పాయింట్స్ ఎక్కడ పెడుతున్నాం, మిక్సీ పెట్టుకోవడానికి కేబుల్ ఎక్కడ ఉంటుంది వంటి ప్రతి అంశాన్ని కూడా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి చిన్న అంశంలో మనం శ్రద్ధ వహించి ఇంటి నిర్మాణం చేస్తే ఆశించిన బడ్జెట్లో మంచి ఇల్లు మనకు సిద్ధమవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణానికి తక్కువ ధరతో ఇసుక తరలించేలా చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు తోడ్పాటు అందిస్తామని అన్నారు. సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రేపల్లె వాడ గ్రామంలో కుక్కల సమస్య గురించి తెలుసుకున్న కలెక్టర్ వీధి కుక్కలను పట్టుకొని ఖమ్మంలో ఉన్న ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ లో వాటికి ఆపరేషన్ చేయించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడివో రమేష్, రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రకాశం, పల్నాడులలో బయో గ్యాస్ ప్లాంట్లు

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. తొలి దశలో భాగంగా పల్నాడు, ప్రకాశం జిల్లాలలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో కంప్రెస్ట్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటు గురించి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతినిధులు మంగళవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో చర్చించారు. సచివాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఆర్ఐఎల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటును వేగవంతం చేయాలని రిలయన్స్ ప్రతినిధులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. తొలి విడతలో భాగంగా ప్రకాశం, పల్నాడు జిల్లాల్లోని బంజరు భూముల్లో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వివరించారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు కోసం కావాల్సిన భూమిని అందించాలని రెవెన్యూశాఖ మంత్రిని కోరినట్లు గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 65 వేల కోట్లు పెట్టుబడి పెట్టి 500 బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలి దశలో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి, పల్నాడు జిల్లాలలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ ద్వారా ఈ ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. కనిగిరిలో మొదటి ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. కనిగిరిలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాట కోసం 4000 ఎకరాల బంజరు భూమిని గుర్తించినట్లు తెలిసింది. ఈ నాలుగు వేల ఎకరాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు లీజుకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. బీడు భూములు అధికంగా ఉన్న నేపథ్యంలో కనిగిరి ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ బంజరు భూముల్లో ఒక రకమైన గడ్డిని పెంచి.. ఆ గడ్డి ద్వారా బయో గ్యాస్ ఉత్పత్తి చేయనున్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమం



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిఎస్ మహేష్ సోదరి నిర్మల నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో డిఎస్ మహేష్ పాల్గొన్నారు. గురువారం కర్నూల్ లో ఏర్పాటు చేసిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని సోదరి నిర్మలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ఏజీపీ హంసు వర్మ, వెల్టూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు దయ్యాల దాసు, గుండెల ఆంజనేయులు, న్యాయవాది వినోద్ కుమార్, పాస్టర్ సురేష్ కుమార్, దయ్యాల అంజన్న, దయ్యాల వెంకటయ్య, సంగీత్ కుమార్, నాగన్న, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శివా..శివా.. పూజ చేసుకొని వచ్చేసరికి ..మాయం

**నిజామాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్**
మహా శివరాత్రి వేళ భక్తులు ఆలయాల దారి పడితే, దొంగలు మాత్రం భక్తుల ఇంటి దారి పట్టారు. కేవలం రెండు గంటల వ్యవధిలో మూడు గృహాలలో పట్టపగలు చోరీకి పాల్పడడం సంచలనంగా మారింది. శివరాత్రికి శైవక్షేత్రాలలో పూజలు నిర్వహించేందుకు భక్తులు వెల్లిన సమయంలో అపరిచితులు గృహాలలోకి ప్రవేశించి డ్యూటీ చేశారు. ఈ చోరీలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లోని ఏకశిలా నగర్ పెద్దమ్మ గుడి, గంగస్థాన్, ఆర్టీసీ కాలనీలలో బుధవారం చోరీ జరిగింది. మొత్తం 3 గృహాలలోకి ప్రవేశించిన అపరిచితులు నగదుతో పాటు, బంగారు నగలను చోరీ చేసినట్లు తెలుస్తోంది. మహా శివరాత్రి కావడంతో 3 గృహాలకు తాళాలు వేసి ఇంటి యజమానులు దగ్గర లోని శివాలయానికి పూజలు నిర్వహించేందుకు వెళ్లారు. ఇదే తగిన సమయం అనుకున్న వారు పట్టపగలు 3 గృహాల తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఏకశిలా నగర్ పెద్దమ్మ గుడి సమీపంలో గల ఓ ఇంట్లో చొరబడి రూ. 60 వేల నగదు, గంగస్థాన్ లో గల ఇంటిలో 25 తులాల బంగారు నగలు, ఆర్టీసీ కాలనీలో గల ఓ ఇంటిలోకి ప్రవేశించి 4 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు సమాచారం. ఈ మూడు చోరీలు ఒకే తరహాలో జరగడంతో, ఒకే ముఠా చోరీలకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. పూర్తి చేసుకొని తమ ఇళ్లకు వచ్చిన యజమానులు తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి షాక్ కు గురయ్యారు. ఆ తర్వాత దొంగలు పడినట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. అలాగే చోరీకి గురైన సొమ్ము గురించి ఇంటి యజమానుల ద్వారా వివరాలు ఆరా తీశారు. స్థానికంగా గల సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి ద్విచక్ర వాహనంపై దొంగలు వచ్చి లూటీ చేసినట్లు గుర్తించారు. పట్టపగలు చోరీలు జరగడంతో పోలీసులకు దొంగలు ఛాలెంజ్ విసిరినట్లుగా భావించవచ్చు. సాధ్యమైనంత త్వరగా దొంగలను అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఇంటి యజమానులు కోరుతున్నారు. సీసీ కెమెరాలలో గల ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఇప్పటికే దొంగల కోసం వేట మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే శివరాత్రి కావడంతో పోలీసులు ఆలయాల బందోబస్తు విధుల్లో ఉన్న సమయం అనుకూలంగా మార్చుకొని చోరీలు జరిగినట్లు తెలుస్తోంది.




## జిల్లాలో విరివిగా న్యాయ అవగాహనా కార్యక్రమాలు

**భూపాలపల్లి, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం అంగడిలో ప్రచారం నిర్వహించారు. రాజి మార్గమే రాజా మార్గం అనే నినా దాన్ని ప్రజల్లో నింపాలనే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విరివిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భూపాలపల్లి పట్టణంలోని గురువారం అంగడిలో మొబైల్ వ్యాన్‌తో కార్యక్రమం నిర్వహించారు. మార్చి ఎనిమిదవ తారికున జాతీయ లోక్ నిర్వహించడం జరుగుతుందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి, డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. మొబైల్ వ్యాన్లో అంగడికి చేరుకున్న న్యాయసేవాధికార సంస్థ బృందం మైక్ ద్వారా న్యాయ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు అండగా ఎస్‌బిఐ బ్యాంక్




**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్**
సింగరేణి కార్మికులకు అండగా ఉన్నామంటూ మందమర్రి ఎస్బిఐ యాపిల్ బ్రాంచ్ వారు ముందుకు వచ్చారు. ఎస్బిఐ బ్యాంకు వారు సింగరేణి కార్మికుల ప్రయోజనం కోసం ప్రారంభించిన శాలరీ ఇన్సూరెన్స్ పథకం కింద సింగరేణి కార్మికుడు నాగుల సంతోష్ మరణించగ శాలరీ ప్యాకేజీ కింద కోటి రూపాయల ఇన్సూరెన్స్ నాగుల సంతోష్ కి రావడం జరిగింది. నామినిగా ఉన్న తన తోబుట్టువికి కోటి రూపాయల ఇన్సూరెన్స్ ని మందమరి బ్రాంచ్ వారు గురువారం రోజు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు సీపీ



**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, గోదావరిఖనిలోని సేక్రెడ్ హార్ట్ స్కూల్, మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేట లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ( ఐజి) క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితొ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనియా లేకుండా ముందస్తు జాగ్రత్తలు , భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పట్టిస్తా భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు. సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొడవరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐలు ఉన్నారు.

# స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవా







**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలని అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమ కొండలోని హరిత హొటల్‌లో భారత ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్య ంలో తెలంగాణ– కేరళ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా పరస్పర సంస్కృతి సాంప్రదాయ పద్ధతులను తెలుసుకు నేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. ఇక్కడి సంస్కృతి సాంప్రదా యాలను తెలుసుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. కేరళ యువత తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను, అదేవిధంగా స్థానిక చారిత్రక, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కేరళ సంస్కృతి సంప్రదాయాలను గురించి ఇక్కడ యువత తెలుసుకోవాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఎన్నో యువజన కార్యక్రమాలను నిర్వహిస్తు ందన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఇలాంటి కార్యక్రమాలతో పాటు ఇంతకుముందు రోడ్డు భద్రత, విపత్తుల నిర్వహణ, తదితర ప్రాధాన్యత అంశాలపై యువజనుల కోసం విరివిగా కార్యక్రమాలను నిర్వహిస్తుండన్నారు. ఏవైనా సమస్యలు ఉత్పన్న మైనప్పుడు యువత సమాజ సేవ చేసేందుకు వారిని ప్రోత్సహించేలా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువత ద్వారా సమాజానికి విస్తృతమైన సేవలు అందాలన్నారు. తాను కూడా కేరళ రాష్ట్రాన్ని పలు మార్లు సందర్శించానని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడి పట్టణ, గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. కేరళ యువత సాంప్రదాయ దుస్తులను ధరించి ఆ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కనిపిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సుసంపన్నమైన సంస్కృతి సంప్రదాయాలను ఈ సందర్భ ంగా తెలుసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు. అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన కేరళ యువత గురువారం నుంచి ఐదు రోజుల పాటు పల్లె పట్టణ, చారిత్రక ప్రదేశాలను సందర్శించి తెలుసుకుం టారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన కేరళ యువత కు డ్రెస్, టోపీలతో కూడిన కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ చింతల అన్వేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధి కారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజ్ కుమార్, ఇతర అధికారులతో పాటు నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, కేరళకు చెందిన 30 మంది యువతి యువకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్





**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జరిగిన ఎన్నికలకు హనుమకొండ జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ , కాకతీయ డిగ్రీ కళాశాల లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళిని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 4780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి 91.66 ఓటింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 166 ఓట్లు ఉండగా 103 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మండలాల్లో 62.05 శాతం ఓటింగ్ నమోదయింది. మెదక్, నిజామాబాద్,, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 4585 మంది ఓటర్లు ఉండగా 1780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 38.82 ఓటింగ్ శాతం నమోదయింది.





## ఘనంగా తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు ఎర్రం సంజీవ్ 5వ వివాహ వేడుకలు

**ధర్మారం, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ధర్మారం మండల తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు ఎర్రం సంజీవ్–మమతల 5వ వివాహ వార్షికోత్సవ వేడుకలను ఎర్రగుంటపల్లి వారి నివాసంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతొ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ ఈదుల శ్రీనివాస్, తీన్మార్ మల్లన్న టీం మండల ఉపాధ్యక్షులు దేవి కిషోర్, తీన్మార్ మల్లన్న టీం మండల ప్రధాన కార్యదర్శి సాతరాజుల సుమన్ , తీన్మార్ మల్లన్న టీం ధర్మారం టౌన్ అధ్యక్షులు కరేటి వేణు యాదవ్ ,తీన్మార్ మల్లన్న టీం మండల ప్రచార కార్యదర్శి అశ్రాఫ్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాస తిరుపతి, తీన్మార్ మల్లన్న టీం మండల సలహాదారులు ఎండి బాబా, తీన్మార్ మల్లన్న టీం మండల సంయుక్త కార్యదర్శి కంసాని ఎల్లయ్య ,తీన్మార్ మల్లన్న టీం మహిళా సభ్యురాలు నూనె స్వరూప రాణి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడవేణి హరీష్ ,ఎర్రగుంటపల్లి తీన్మార్ మల్లన్న టీం గ్రామ శాఖ అధ్యక్షులు రేగుంట భీమయ్య, మండల ఉపాధ్యక్షులు భూపెల్లి ప్రసాద్, టీం సభ్యులు పాక రవీందర్,దూట శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం పెద్ద పల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మ స్వామి , తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రుల ఓటర్లు

**ధర్మారం- తెలంగాణ ముచ్చట్లు న్యూస్**
ధర్మారం మండల కేంద్రంలో పట్టభద్రుల యువకులు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించు కోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు ప్రజా స్వామ్యంలో ఓటు చాలా విలువైంది .ఎంతో ప్రాము ఖ్యత ఉందని, ఒక్క ఓటు తేడాతో ప్రభు త్వాలు కూలిపోయిన సంఘ టనలు తెలిసిందే నని, అలాంటి ఓటు హక్కును నిర్లక్ష్యం చేయడం వల్ల ఎంతో నష్టపోతామని, ప్రతి ఒక్క యువకులు మీ ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపారు, రాజ్ కుమార్, రవి, తిరుపతి పాల్గొన్నారు

# పన్ను వసూళ్లలో పురోగతి అవసరం

**-ఎల్బీనగర్‌లో క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల తీరు పరిశీలన....**
**-బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**



**జిడబ్ల్యూఎంసీ (వరంగల్ జిల్లా) తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
పను వసూళ్లను పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధి 21వ డివిజన్ ఎల్బీనగర్ గురువారం కొనసాగుతున్న పన్ను వసూళ్ల తీరును కమిషనర్ ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆర్ఐలు బిల్ కలెక్టర్ల వారిగా రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, ఖచ్చితంగా ప్రతిరోజు 100 వసూళ్లు జరపాలని, సుదీర్ఘకాలం పన్నులు చెల్లించకుండా ఉన్న యాజమాన్యాలకు రెడ్ నోటీసులు అందజేయాలని, బడా బాకాయిదారుల జాబితా అందుబాటు లో ఉంచుకొని బృందాలుగా వెళ్లి వసూళ్లు జరపాలని, పన్ను చెల్లించని మొండి బకాయిదారులకు హెచ్చరికలు జారీ చేయాలని , ఆర్వోలు పన్ను వసూళ్ల తీరును నిత్యం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి రెవెన్యూ అధికారి షహజాది బేగం ఆర్ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఓటుహక్కు వినియోగించుకున్న ఓటర్లు



**చిన్నకోడూరు, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోని పోలింగుకేంద్రంలో తొలి జడ్పీ చైర్ పర్సన్ ఏలేటి రోజా రాధాకృష్ణశర్మ దంపతులు, ఓటుహక్కు వినియోగించుకున్నారు. చిన్నకోడూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండం వనితరవీందర్ రెడ్డి, మాజి సర్పంజ్ కాముని ఉమేష్ చంద్ర, శ్రీకాంత్,శ్రీహరియదవ్ లు. పట్టభద్రులందరూ తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని మంచి పౌరులుగా నిలవాలని తెలిపారు.

# దరువు అంజన్న మాతృ మూర్తికి నివాళులు



**కుత్బుల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
కవి,గాయకులు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలిత గత 2 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ గాజుల రామారం డివిజన్ ద్వారాకనగర్‌లో వారి నివాసంలో బుదవారం మృతి చెందారు. అంతక్రియల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ, తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృధ్వీరాజ్, జర్నలిస్ట్ నాయకులు ఇస్మాయిల్, దరువు ఎల్లయ్య, వరంగల్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.వై.గిరి, కాళోజి టీవీ చైర్మెన్ శ్రీనివాస్, ఆర్ టీవీ ఇంచార్జి ముషం శ్రీనివాస్, శివుపల్లి రాజేశం, మోహన్ బైరాగి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కవులు, కళాకారులు, పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు వరాలు.. రైతులకు భారాలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
మానవ మనుగడకు దేశ అభ్యున్నతికి జీవనాధారమైన దేశీయ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరించడం అన్యాయమని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయానికి ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20% నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, ఏఐఏడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, ఏఐఏడబ్ల్యాయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), అఖిలభారత వ్యవసాయ కార్మిక సమైక్య (ఏఐఏడబ్ల్యుఎఫ్) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో 'కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు-రైతుల వ్యవసాయంపై ప్రభావం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ బిఎన్ హాల్లో ఏఐకేఎఫ్, ఏఐఏడబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్నల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ కేంద్ర రాష్ట్ర బడ్జెట్ లపై నోట్ ప్రవేశపెట్టగా వివిధ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర బాధ్యులు, వివిధ జిల్లాల నాయకులు హాజరై చర్చల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు



జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతులు వ్యవసాయం పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టం పండించిన పంటలను మార్కెట్లో దోచుకునే విధంగా, రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలోని లభిస్తున్నాయని, ఈ స్థితిలో పాలకులు ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడ లా ఎరువుల సబ్సి డీ తగ్గించి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను తగ్గించేలా కేంద్రం కుట్ర చేస్తుందని ఇప్పటికే ఆహార సంక్షోభం ఆకలి చావులలో ప్రపంచంలో 105 దేశంగా భారత్ ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి కల్పనకు కృషి చేయాల్సిన కేంద్రం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి జాబ్ కార్డులను తగ్గిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను సవరించి వ్యవసాయ రంగానికి కనీసం ఐదు లక్షల 50 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం 15% బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి కూలి పెంచాలని కోరారు. రైతు కూలీల ఐక్యతతో ఉద్యమాలను బలోపేతం చేయాలని జిల్లా మండల స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జక్కుల నరసింహ, ఏఐసిటియు రాష్ట్ర కార్యదర్శి రాయబండి పాండురంగం ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి ఏపూరి సోమన్న కుర్ర రవీందర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి వరికెల కిషన్ మానయ్య మోహన్ నాయక్ మారయ్య బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



**మొగుళ్ళపల్లి తెలంగాణ ముచ్చట్లు న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసి..సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని సర్పంచ్ ల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం బీఆర్ఎస్ ముల్కలపల్లి గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా అన్నారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ..ప్రజల మద్దతును కూడా గడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. 6 గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి ప్రజల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయినప్పటికీ ఏ ఒక్క హామీని సరిగ్గా నెరవేర్చిన దాఖలాలు లేవని ఆయన మండిపడ్డారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ ముల్కలపల్లి గ్రామ నూతన కమిటీ అధ్యక్షునిగా ఆశాడపు వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఓనపాకుల రాజమౌళి, గ్రామ యూత్ అధ్యక్షునిగా నక్క దేవేందర్, ఉపాధ్యక్షులుగా కురిమిండ్ల మహేష్, తాళ్లపల్లి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులి మల్లారెడ్డి, అంబరగొండ శ్రీనివాస్, నల్లభీం జగన్, మోరే కుమార్, ఓనపాకల చిన్నయ్య, ఓనపాకల రాజమౌళి పాల్గొన్నారు.

# రవన్న 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలి




**భద్రాద్రి తెలంగాణ ముచ్చట్లు న్యూస్:** కామ్రేడ్ రవన్న రాయల సుభాష్ చంద్ర బోస్ 9వ వర్ధంతి రాష్ట్ర సభ మార్చి 9న ఖమ్మంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో పార్టీ మరియు రవన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతుందని పలువురు మేధావులు పార్టీ నాయకులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించనున్నారు. సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. సభ పోస్టర్లు భద్రాచలంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. రవన్న విద్యార్థి దశ నుండి 1969లో డిగ్రీ చదువుని వదిలేసి విప్లవ ఉద్యమంలో పని చేశారు. క్రమశిక్షణ గల ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడిగా పనిచేస్తూ 2016 మార్చి 9న మరణించారు. ఆయన భారతదేశంలో మారుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక మార్పులకు తగిన విధంగా పంథా ఉండాలని భావించిన నాయకుడు రవన్న పిడివాది కాదు మార్క్సిజం సుజనాస్మమైనదని నమ్మినవాడు. అలాంటి నాయకుడు నేడు లేకుండా విప్లవ ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కె .కల్పన డివిజన్ నాయకులు దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్, భాస్కర్ అన్న ,భీమరాజు దేవా, ఉదయ, చుక్కయ ,ముఖేష్ సుజాత ,సరళ ,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేసిన చెక్‌డ్యామ్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



**చిట్యాల, తెలంగాణ ముచ్చట్లు న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబ్ పేట మరియు మొగుళ్ళపల్లి మండలంలోని బద్ధంపల్లి గ్రామాల మధ్యన ఉన్న చలివాగుపై బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి దాదాపు 10 కోట్ల రూపాయల వ్యయంతో రైతుల సంక్షేమం కొరకు రైతులు రెండు పంటలు సునాయాసంగ పండించుకునేందుకు నిర్మించిన చెక్ డ్యామ్‌ను కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బాంబులతో కూలగొట్టడం ఎంత దుర్మార్గమో ప్రజలు, రైతులు గమనించాలని టిఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు అన్నారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి ధ్వంసం చేసిన చెక్ డ్యామ్ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ దుర్మార్గమైన చర్యను బీఆర్ఎస్ పార్టీ తరుపున ఖండిస్తున్నామని, వెంటనే ఇరిగేషన్ అధికారులు మరియు పోలీస్ అధికారులు ఈ దుర్మార్గమైన చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూన్నామని, అదే విదంగా ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహిస్తూ..రైతులకు నష్టం కలిగించేలా ప్రభుత్వ ఆస్తులను ద్వసం చేసిన వారి కార్యకర్తలపై పార్టీపరంగా, చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాడ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మండల యువజన అధ్యక్షుడు తౌటం నవీన్, సీనియర్ నాయకులు వీరస్వామి, ఆరేపల్లి సమ్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జి కూస ప్రశాంత్ రెడ్డి, ఆలేటి సురేందర్ రెడ్డి, నరిగె అశోక్, మర్రి నరేష్, నవాబుపేట్ గ్రామ అధ్యక్షుడు సాధ రాజు, వలబోజు నరేష్, వేముల అశోక్, సంపంగి శ్రీను మరియు నవాబుపేట గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ఎమ్మెల్యేల కోటాలో ఎన్నికలు జరగబోతున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ ఎమ్మెల్యేల కోటాలో బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలి అలాగే సామాజిక న్యాయంలో భాగంగా ఆ రెండు ఎంఎల్ సి స్థానాలను ఎంబీసీ లకు సంచార జాతులకు కేటాయించాలని విజ్ఞప్తి చేసినారు. మంత్రిమండలి శాసనసభలో రాజ్యసభలో లోక్ సభ లో ప్రాతినిధ్యం లేని ఎంబిసి మరియు సంచార జాతులకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసినారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత చట్టసభలలో నామినేటెడ్ పదవులలో అత్యంత వెనుకబడిన వర్గాలకు సంచార జాతులకు ప్రాతినిధ్యం దక్కటం లేదు కాబట్టి ఈసారి ఎమ్మెల్సీల ఎంపికలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు దారా బోయిన సతీష్ ఎర్ర బొజ్జు రమేష్ పాల్గొన్నారు.

# కన్నె రాజుకు కాకతీయ పురస్కారం



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
హనుమకొండ, బాలసముద్రం, హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంలో బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు )కు "కాకతీయ పురస్కారం" అందజేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం



**శాయంపేట, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు శాయం పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ కేంద్రాన్ని పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ పరకాల ఏసిపి సతీష్ బాబు, సీఐ రంజిత్ రావు సందర్శించి పలు సూచనలు చేశారు. పోలింగ్ బూత్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై పరమేష్ పోలీస్ బందోబస్తును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ ఆర్ ఐ లు రమేష్ ఖన్నా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 45 రోజుల పాటు సాగిన వేడుకలు..



**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :** భారత ఆధ్యాత్మిక ప్రగతికి నిదర్శనమైన కుంభమేళకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కోట్ల మంది భక్తులు పోటెత్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమంలో 45 రోజుల పాటు సాగిన వేడుకలు.. ఆద్యంతం ఆధ్యాత్మికత, భక్తిపారవశ్యంతో నిండిపోయాయి. కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించిన 'మహా కుంభమేళా' పరిసమాప్తం అయ్యింది. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ విశిష్ఠ కుంభమేళా జనవరి 13న ఆరంభమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద జన జాతరగా భావిస్తున్న ఈ మహా స్నానఘట్టం మహా శివరాత్రితో ముగిసిపోయింది. చివరి రోజున అమృత స్నానం ఆచరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఉదయం 5.30 గంటల నుంచే స్నాన ఘట్టాలు భక్తులతో కిక్కిరిసిపోయారు. చివరి రోజున సుమారు 1.5 కోట్లకు పైగా భక్తులు అమృతస్నానం ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. దీంతో, మహా కుంభమేళా స్నానాలు ఆచరించిన మొత్తం భక్తుల సంఖ్య 66 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటించింది.భక్తుల సంఖ్యలో అనుకున్న స్థాయికి మించి పెరుగుదల నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చైనా, భారత్ మినహా ఇతర అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు స్నానమాచరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన వారు కూడా ఈ మహా క్రతువులో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 'ఎయిర్‌షో' నిర్వహించింది. మహా కుంభమేళా క్షేత్ర గగనతలంలో ఈ ప్రత్యేక ఎయిర్‌షో ఆకట్టుకుంది. చివరి రోజున ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. అదనపు బలగాలను మోహరించారు.మహా కుంభమేళా-2025లో ఎంతో మంది సామాన్య వ్యక్తులు సెలబ్రిటీలుగా మారారు. వారిలో ప్రముఖులైన వారిలో మధ్యప్రదేశ్‌కు చెందిన 16 ఏళ్ల మోనాలీసా మొదటి స్థానంలో ఉంటారు. ఈమె పూసలు విక్రయించే ఆవిడ కాగా.. రాత్రికి రాత్రే సెలబ్రిటీగా మారిపోయింది. సోషల్ మీడియాలో ఆమె వీడియోలు ఇంకా వైరల్ అవుతూనే ఉన్నాయంటే ఆమెకు ఎంత క్రేజ్ వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. కుంభమేళా ప్రాంగణంలో జనాలంతా ఆమెతో ఫోటోలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. అదృష్టం కొద్దీ మోనాలీసాను సినిమా ఛాన్స్ వరించింది. ఆ తర్వాత.. 'ఐఐటీ బాబా' గుర్తింపు తెచ్చుకున్న అభయ్ సింగ్ అనే బాబా కూడా ఫేమస్ అయ్యాడు. ఆయన ఐఐటీ బాంబే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తర్వాత బాబాగా మారిపోయారు. అందుకే, ఆయనకు ఐఐటీ బాబా అని పిలిచారు.మహా కుంభమేళాలో అమృత స్నానమైన 'మౌని అమావాస్య' సందర్భంగా జనవరి 29న ఘోర విషాదం చోటుచేసుకొంది. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయండా రాత్రి సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రద్దీ నియంత్రణలో వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి ఏకంగా 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. రాత్రి 1.30గంటల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపినప్పటికీ ప్రయాగ్‌రాజ్‌కు భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. మరోవైపు, మహా కుంభమేళాకు తరలి వెళ్లే భక్తుల రద్దీ కారణంగా ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏకంగా 18 మంది చనిపోయారు. మహా కుంభమే ళాలో మొత్తం మూడు సార్లు అగ్నిప్రమాదాలు సంభవించాయి. కుంభమేళా- 2025లో పేద వర్గాల నుంచి రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కట్టుదిట్టమైన భద్రత నడుమ మహా కుంభమేళా స్నానం ఆచరించారు. క్షణం తీరిక లేకుండా గడిపే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న ప్రయాగ్‌రాజ్ వెళ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. కోట్లాది మంది భక్తుల మాదిరిగానే తాను కూడా దైవాశీర్వాదం పొందానని మోదీ వ్యాఖ్యాని ంచారు. ప్రపంచ కుభేరుల్లో ఒకరైన రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ, తన కుటుంబ సభ్యులతో కలిసి మహా కుంభమేళాలో స్నానమాచరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలి రాష్ట్రాల సీఎంలు, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మహా కుంభమేళాలో పాల్గొన్నారు.

# 41.50 కి.మీ పొడవుతో ఈ గ్రీన్‌ఫీల్డ్



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :** హైదరాబాద్ విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్ పేట సమీపంలో ఈ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. అక్కడే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుండగా.. హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి ఫ్యూచర్ సిటీలను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పనుల కోసం ఊఓఅం టెండర్లను ఆహ్వానించింది. రెండు ప్యాకేజీల్లో ఈ రహదారి పనులు పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు.ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుని రావిర్యాల ఇంటర్‌ఛేంజ్ 13 నుంచి ఆమన్‌గల్ రీజనల్ రింగ్ రోడ్డు కనెక్ట్ చేస్తూ ఈ రహదారి నిర్మించున్నారు. మొత్తం 41.50 కి.మీ పొడవుతో ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ కొలిక్కి సైతం కొలిక్కి వచ్చింది. దీంతో రహదారి నిర్మాణానికి హెచ్ఎండీఏ టెండర్లు పిలిచింది. తొలిదశలో రావిర్యాల్ ఇంటర్ ఛేంజ్ నుంచి రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మిస్తారు. రెండోదశలో మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమన్‌గల్ వరకు మెత్తం 22.30 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాలు తో పాటుగా.. 14 గ్రామాలను కలుపుతూ ఈ రహదారిని అందుబాటులోకి తీసుకున్నారు. తొలి దశ- 19.2 కి.మీకు మొత్తం వ్యయం- రూ.1,665 కోట్లు కాగా.. రెండో దశ- 22.30 కి.మీకు రూ.2,365 కోట్లు అంచనా వ్యయంగా నిర్ధారించారు. 100 మీటర్ల వెడల్పుతో యాక్సెస్ కంట్రోల్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మిస్తున్నారు. ఆరు లైన్ల మెయిన్ క్యారేజ్ వేను భవిష్యత్తులో 8 లైన్లుగా విస్తరించేందుకు వెసులుబాటుగా భూసేకరణ చేపట్టారు.ఆ మార్గంలో మెట్రో, రైల్వే కారిడార్ కోసం అటు ఇటు 20 మీటర్ల వెడల్పుతో భూమి రిజర్వు చేయనున్నారు. పచ్చదనం కోసం 2 మీటర్ల వెడల్పుతో సెంట్రల్ మీడియన్, ఇరువైపులా గ్రీన్‌బెల్ట్, సైకిల్ ట్రాక్, యుటిలిటీ కారిడార్ ఏర్పాటు చేయనున్నారు. టెండర్ పత్రాలు ఫిబ్రవరి 28 నుంచి సమర్పించాలని.. మార్చి 21న సాంకేతిక బిడ్లు తెరవనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. కాగా, ఈ రహదారి నిర్మాణంతో ఆయా గ్రామాల్లో భూములు ధరలకు రెక్కలు రానున్నాయి. ఇప్పటికే అక్కడ ఎకరం కోట్లలో పలుకుతుండగా.. మరింతగా పెరగనున్నాయి.

# మళ్లీ మొదటికి ఫార్ములా ఈ కారు రేసు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :** ఫార్ములా ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అందరూ భావించారు. అరెస్ట్ చేస్తారని అందరూ భావించారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ లో ఆయనను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం పెద్దయెత్తున జరిగింది. జనవరి 16వ తేదీన కేటీఆర్ ను ఫార్ములా ఈ కారు రేసులో ఏసీబీ అధికారుల విచారణ జరిపారు. ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం 5.30 గటల వరకూ విచారణ జరిపారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ లో దాదాపు యాభై నాలుగు కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి కాంగ్రెస్ నేతలందరూ ఆరోపించారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ లో ఆయనను ప్రధాన నిందితుడిగా చేర్చారు. ఆయనతో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ హెచ్ఎండీఏ అధికారి బీఎస్ఎన్ రెడ్డిని కూడా నిందితులుగా చేర్చారు. ఇదే సమయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. అయితే ఏసీబీ అధికారులు మాజీ మంత్రి కేటీఆర్ ను విచారించి మరోసారి విచారణకు పిలిచినప్పుడు రావాలని జనవరి 16వ తేదీన కోరింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ కేటీఆర్ ను ఏసీబీ అధికారులు మళ్లీ పిలవలేదు. ఈ విషయంలో రాజకీయ మాటల యుద్ధం జరుగుతుంది. ఫార్ములా ఈ కారు రేసింగ్ కు సంబంధించిన ఫైల్స్ ఈడీ అధికారులు పట్టుకుని వెళ్లారని, ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని, అందుకే అవినీతిని కాపాడే ప్రయత్నంచేస్తున్నారని, కేసును సీబీఐకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే కేటీఆర్ ను ఫార్ములా ఈ కారు రేసు కేసులో అదుపులోకి తీసుకోకపోవడానికి బలమైన కారణాలున్నాయని కాంగ్రెస్ నేతలే ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికలు పూర్తయిన వెంటనే మరోసారి ఏసీబీ నుంచి కేటీఆర్ కు పిలుపు రావడం ఖాయమని చెబుతున్నారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో ప్రభుత్వం వద్ద స్పష్టమైన ఆధారాలున్నాయంటున్న కాంగ్రెస్ నేతలు కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే సెంటిమెంట్ తో బీజేపీ లబ్ది పొందే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోయినప్పటికీ కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే కాంగ్రెస్ కు నష్టం చేకూరుస్తుందేమోనని కొంత వెనక్కు తగ్గారని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది కాబట్టి తిరిగి విచారణ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

## ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయి..?

మొదటిపేజీ తరువాయి

అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ఛీఫ్ సెక్రటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రటరీల కమిటీని ఏర్పాటు చేసిందని వివరించారు. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్నంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమోదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణకు అన్యాయం చేశారు..?

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు హరీష్‌రావు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్దకు వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జగన్‌తో కుమ్మక్కై ప్రగతిభవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు. ఎస్-ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నారు ఏమి చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. హెలికాప్టర్‌లో తిరగాలని తనకు ఏ మాత్రం లేదని.. తాను గతంలో పైలట్‌ను అని గుర్తుచేశారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల కోసం అత్యంత నిపుణులు కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు అబద్ధాలు అని.. ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

## ఏజెన్సీలకు ఎప్పుడైనా పెనాల్టీలు వేశారా?

మొదటిపేజీ తరువాయి

నిర్మాణ స్థలాలను మార్చినట్లు కమిషన్‌కు ఆయన సోదాహరణగా వివరించారు. అలాగే ఎవరి సూచనల మేరకు లొకేషన్ మార్చారంటూ మరో ప్రశ్నను ఆయనకు కమిషన్ సంధించింది. సీఈ నుంచి వచ్చిన సూచనల మేరకే బ్యారేజ్ నిర్మాణ స్థలాలు మార్చినట్లు తెలిపారు. ఇక ఎవరి ఆదేశాల మేరకు బ్యారేజీలో నీరు స్టోర్ చేశారంటూ కమిషన్ ప్రశ్నించగా.. నాటి సీఎం కేసీఆర్ సూచనల మేరకే నీటిని స్టోర్ చేశామని పేర్కొన్నారు.అదే విధంగా పనుల ఆలస్యంగా చేసినందుకు ఏజెన్సీలకు ఎప్పుడైనా పెనాల్టీలు వేశారా? అని కమిషన్ ప్రశ్నించగా.. అలాంటి పని తాము ఎప్పుడు చేయలని కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు సమాధానమిచ్చారు. బ్యారేజ్‌ల నిర్మాణ సమయంలో సరిగ్గా మానిటర్ చేయలేదని ఒప్పుకుంటారా ? అన్న కమిషన్ ప్రశ్నకు .. బ్యారేజ్ నిర్మాణ సమయంలో తాను తరచూ వెళ్లేవాడినని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రతి ప్రశ్నకు రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావు తెలియదు.. గుర్తు లేదంటూ సమాధానమిచ్చారు. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కొంత అసహనం వ్యక్తం చేస్తూ.. మీరు ఎప్పుడు విధుల నుంచి రిటైర్ అయ్యారంటూ మురళీధర్ రావును సూటిగా ప్రశ్నించారు.తాను 2024, ఫిబ్రవరిలో రిటైర్డ్ అయ్యానంటూ మురళీధర్ రావు సమాధానమిచ్చారు. దీంతో మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తాను ఇచ్చిన తీర్పులు ఇప్పటికీ తనకు గుర్తు ఉన్నాయన్నారు. మీరు అప్పుడే మరిచిపోయారా? అంటూ జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాను మెమొరీ లాస్ అయినట్లు మురళీధర్ రావు సమాధాన మిచ్చారు. దీంతో పుస్తకాలు చదవితే జ్ఞాపకశక్తి పెరుగుతుందంటూ రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావుకు కమిషన్ సూచించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం.. అ నాటి సంఘటనలపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట.. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో పాలు పంచుకొన్న ఉన్నతాధికారులను విచారిస్తోంది.

# నాలుగు రోజుల్లో ఆస్కార్ వేడుకలు..!


**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

సినిమా అభిమానులను అలరిస్తూ ఆస్కార్ 2025)అవార్డుల వేడుక సాగనుంది. ప్రపంచవ్యాప్తంగా సినిమాలకు సంబంధించి ఎన్ని అవార్డులు ప్రకటిస్తున్నా, అమెరికాలోని లాస్ ఏంజెలిస్ కేంద్రంగా సాగే అకాడమీ అవార్డుల వేడుక తీరే వేరు. సినిమాలంటే అంతగా ఆసక్తి చూపించని వారు సైతం ఆస్కార్ అవార్డుల వేడుకను కళ్ళింతలు చేసుకొని చూస్తారంటే అతిశయోక్తి కాదు. అంతలా ఆకర్షించే 97వ ఆస్కార్ అవార్డుల వేడుక భారతీయ కాలమానం ప్రకారం ఈ సంవత్సరం మార్చి 3వ తేదీ ఉదయం 5 గంటల నుండి జరగనుంది. వాస్తవానికి అమెరికాలో మార్చి 2వ తేదీ ఆదివారం సాయంకాలం నుండే సందడి సాగనుంది. ఆ రోజు రాత్రి 7 గంటల నుండి 10 గంటల దాకా ఈ వేడుక జరుగుతుంది. లాస్ ఏంజెలిస్ లోని డాల్బీ థియేటర్ వేదికగా 97వ ఆస్కార్ అవార్డుల వేడుక సాగనుంది. 97వ ఆస్కార్ అవార్డుల వేడుక 'హులు'లో లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. దీంతో పాటు 'హులు లైవ్ టీవీ, యూట్యూబ్, ఏటి అండ్ టి టీవీ, ఫ్యూబో టీవీ' లోనూ ఈ వేడుకను వీక్షించవచ్చు. ఏబీసీ డాట్ కామ్ లోనూ, ఏబీసీ యాప్ ద్వారా కూడా ఆస్కార్ వేడుకను చూసే వీలుంది. అమెరికా టెలివిజన్ హోస్ట్, కమెడియన్ కనాన్ ఓ బ్రియెన్ ఈ వేడుకను నిర్వహించనున్నారు. కనాన్ ఓ బ్రియెన్ ఆస్కార్ వేడుకలో హోస్ట్‌గా వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఈ యేడాది జనవరిలో లాస్ ఏంజెలిస్ లోని అడవుల్లో దావానలం చెలరేగి పట్టణాలకు




నగరాలకు కూడా దాని సెగ తగిలింది. ఈ నేపథ్యంలో ఆస్కార్ అవార్డుల వేడుకను వాయిదా వేస్తారని భావించారు.

అయితే అకాడమీ అవార్డుల నిర్వాహకులు నామినేషన్స్‌ను ప్రకటించడంలో వాయిదాలు వేసినా, వేడుకను మాత్రం ముందుగా అనుకున్న మార్చి 2వ తేదీనే నిర్వహించడానికి కంకణం కట్టుకున్నారు. అందు వల్ల 'వైల్డ్ ఫైర్స్' ప్రభావం ఆస్కార్స్ పై లేనట్టే అని పరిశీలకులు చెబుతున్నారు. మొత్తం 23 విభాగాల్లో అవార్డుల ప్రదానం జరగనుంది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకత్వం, ఉత్తమ నటి, ఉత్తమ నటుడు వీటితో పాటు ఉత్తమ సహాయనటి, ఉత్తమ సహాయనటుడు కూడా ఉంటాయి. ఇక రచనకు సంబంధించిన అవార్డుల్లో ఉత్తమ స్క్రీన్ ప్లేలో ఒరిజినల్, అడాప్టెడ్ అని రెండు విభాగాలు ఉంటాయి. వీటి తరువాత అత్యంత ఆసక్తి కలిగించే అవార్డు బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిలిమ్ అన్నదే. గతంలో ఈ అవార్డును బెస్ట్ ఫారెన్ మూవీ అని పేర్కొనేవారు. కొంత కాలంగా ఆ పేరు స్థానంలో ఉత్తమ అంతర్జాతీయ చిత్రం అన్నది నిలచింది. బెస్ట్ యానిమేటెడ్ మూవీ, బెస్ట్ యానిమేటెడ్ షార్ట్ ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిమ్, బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిమ్ అన్న అవార్డులు కూడా ఉన్నాయి. బెస్ట్ మ్యూజిక్ లో ఒరిజినల్ స్కోర్, ఒరిజినల్ సాంగ్ అని రెండు విభాగాలు ఉన్నాయి. తరువాత బెస్ట్ సౌండ్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఫిలిమ్ ఎడిటింగ్, బెస్ట్ మేకప్ అండ్ హెయిర్ స్టైల్, బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ అన్న విభాగాలు సైతం సినీఫ్యాన్స్ కు ఆసక్తి కలిగిస్తూ ఉంటాయి. మరి మార్చి 2వ తేదీ జరిగే 97వ ఆస్కార్ వేడుకల్లో ఈ 23 విభాగాల్లో ఎవరు విజేతలుగా ఆనందం సొంతం చేసుకుంటారో చూడాలి.







## గుసగుసలే నిజమయ్యాయి..

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ', శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రధారులు. ఆ సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది. దీనికి సంబంధించి ఓ ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేసి ఈ స్టార్ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టాలంటూ పోస్ట్ పెట్టింది. తాజాగా ఆ ప్రీ లునిక్ పోస్టర్ పూజా హెగ్డేదేనంటూ ఖరారు చేశారు. ఇందులో పూజా ఇందులో కీలక పాత్రలో నటించనున్నారా, ప్రత్యేక గీతంలో కనిపించనున్నారా అనేది తెలియాల్సి ఉంది. అనిరుధ్ ఈ సినిమాకు 'జైలర్'లోని 'కావాలయ్యా' పాట తరహాలో ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో.. రజనీ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. ఆమిర్‌ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు ఆగస్టులో రిలీజ్ చేసే అవకాశం ఉంది.

## సందిగ్ధంలో డైరెక్టర్ !

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

గతంలో స్టార్ డైరెక్టర్ శంకర్‌తో సినిమా చేయడానికి యువ కథానాయకులు ఉవ్విళ్ళూరే వాళ్ళు. స్టార్ హీరోలైతే... ఆయన నుండి పిలుపు కోసం వేచి ఉండేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. శంకర్ ఎవరితో అయినా సినిమా చేస్తాను అంటే... సదరు హీరోలు ఏదో ఒక వంక చెప్పి తప్పించుకునే పరిస్థితి వచ్చేసింది. భారీ అంచనాలతో రూపుదిద్దుకున్న 'ఇండియన్ –2'తో పాటు దాని వెనుకే వచ్చిన రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'దారుణంగా పరాజయం పాలు కావడమే దానికి కారణం. పరాజయాల పలకరింపుకు తోడు... శంకర్ ను కాపీ రైట్ యాక్ట్ సైతం చాలా ఉక్కిరి బిక్కిరి చేసింది. దాదాపు పది కోట్ల విలువైన ఆయన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. దీనికి తగ్గట్టుగా శంకర్ ఇప్పుడు వాట్ నెక్ట్స్ అనేది తేల్చుకోలేకుండా ఉన్నాడట. 'ఇండియన్ –2' చిత్రాన్ని తీస్తున్నప్పుడే దానికి మరో భాగంగా 'ఇండియన్ –3' ని తెరకెక్కించాడు. కొద్ది రోజుల షూటింగ్ మినహా ఈ సినిమా పూర్తయిపోయింది. అయితే 'ఇండియన్ –2' ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో ఈ భాగాన్ని ఓటీటీలో విడుదల చేస్తారన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ 'గేమ్ ఛేంజర్' రిలీజ్ కు ముందు... ఓటీటీలో కాదు థియేటర్లలోనే 'ఇండియన్ –3' వస్తుందనే ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆ సినిమా గురించిన ఊసే లేదు. ఎప్పటిలానే... ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్... తాజాగా అజిత్ మూవీ 'విడా ముయార్చి'ని విడుదల చేసి, మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. చిత్రం ఏమంటే... అజిత్‌తోనే ఇప్పుడు శంకర్ సినిమా చేయాలని అనుకుంటున్నాడట. తమిళ చారిత్రక నవల 'వేల్పారి' ఆధారంగా ఓ చిత్రం రూపొందించాలని శంకర్ కొంతకాలంగా భావి స్తున్నాడు. అదే అజిత్‌తో చేస్తాడా? లేక అజిత్ కోసం వేరే కథ తయారు చేస్తాడో తెలియదు. ఇదిలా ఉంటే అజిత్ ప్రస్తుతం స్పెయిన్ లో కార్ రేసింగ్ కాంపిటీషన్ లో బిజీగా ఉన్నాడు. అక్కడ నుండి వచ్చిన తర్వాత శంకర్ కథ నచ్చితే అజిత్ డేట్స్ ఇవ్వొచ్చు. కానీ ఇవాళ శంకర్ ఉన్న పరిస్థితుల్లో అజిత్ డేట్స్ ఇస్తాడా? లేదా? అనేది కూడా ప్రశ్నార్థకమే!

## అక్షయ్ నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

శివుడి గురించి ఈ తరంలో ఎవరు ఆలోచించినా అక్షయ్‌కుమార్ రూపమే గుర్తుకువస్తుందన్నారు" మంచు విష్ణు. ఆయన నటిస్తున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా మీడియా కోసం ప్రత్యేకంగా హిందీ టీజర్‌ను లాంఛ్ చేశారు. 'నేను మోహన్‌బాబు కుమారుడిని అని చెప్పడానికి గర్వపడతాను. ఆయన లేకపోతే నేను నటుడిని అయ్యేవాడిని కాదు. నాన్న కారణంగానే అక్షయ్ కుమార్ కూడా ఈ చిత్రంలో నటించారు. చిత్రీకరణ సమయంలో అక్షయ్ నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. ఈ చిత్రంలో చేసిన ప్రతి ఒక్కరూ వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారు. ఈ చిత్రీకరణ ప్రారంభం అయ్యాక నాలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఉన్నతంగా ఆలోచిస్తున్నా. మోహన్‌లాల్, ప్రభాస్ అందరూ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ తరంలో శివుడు అంటే మొదట గుర్తుకువచ్చే పేరు అక్షయ్‌కుమారే" అని విష్ణు చెప్పారు. 'కన్నప్ప' కథను రెండుసార్లు రిజెక్ట్ చేసినట్లు అక్షయ్ కుమార్ చెప్పారు. విష్ణు, మోహన్‌బాబు ఎన్నోసార్లు ఫోన్ చేశారని కానీ, బిజీగా ఉండడంతో మాట్లాడలేకపోయానని అన్నారు. ఒక సారి ఆఫీసుకు వచ్చి కలిసి మాట్లాడిన వెంటనే అంగీకరించానని చెప్పారు.

## 'ఎమిలియా పెరేజ్' వైపే

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

ప్రతి సంవత్సరం అకాడమీ అవార్డ్సులో ఏదో ఒక సినిమా అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తూ ఉంటుంది. అత్యధిక నామినేషన్స్ పొందడం వల్ల కానీ, ఆస్కార్ అవార్డుల కంటే ముందు సాగే వేరే అవార్డులు సాధించడం వల్ల కానీ ప్రతియేటా కొన్ని సినిమాలు ఆస్కార్ బరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయి. ప్రతి సంవత్సరం అకాడమీ అవార్డ్సులో ఏదో ఒక సినిమా అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తూ ఉంటుంది. అత్యధిక నామినేషన్స్ పొందడం వల్ల కానీ, ఆస్కార్ అవార్డుల కంటే ముందు సాగే వేరే అవార్డులు సాధించడం వల్ల కానీ ప్రతియేటా కొన్ని సినిమాలు ఆస్కార్ బరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయి. 97వ ఆస్కార్ అవార్డుల్లో ఫ్రెంచి సినిమా 'ఎమిలియా పెరెజ్' ఈ సారి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కారణం ఏంటంటే నామినేషన్స్ పొందిన సినిమాగా 'ఎమిలియా పెరెజ్' నిలచింది. ఈ చిత్రం 13 నామినేషన్స్ పొందింది. ఇంతకు ముందు 2000లో యాంగ్ లీ రూపొందించిన చైనీస్ మార్షియల్ ఆర్ట్స్ మూవీ అందరి చూపు 'ఎమిలి యా పెరెజ్' వైపు సాగుతోంది.

## సినిమా ఛాన్సులు దక్కడమే కాదు..


**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

విష్ణు మూవీ 'అల్లూరి'లో నటించిన కాయదు లోహర్ తాజాగా 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీతో మరోసారి తెలుగువారిని పలకరించింది. ఈ సారి ఈ మూవీని తెలుగువాళ్ళు బాగానే ఆదరించారు. తమిళ డబ్బింగ్ సినిమా అయినా... గత వారం విడుదలైన సినిమాలలో కాస్తంత ఆదరణ దీనికే లభించింది. దాంతో కాయదు లోహర్ పై మన నిర్మాతలు దృష్టి సారించారు. మరీ ముఖ్యంగా కాయదు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్ట్‌కు సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని డైరెక్ట్ గా కాయదు చెప్పలేదు కానీ ఓ తెలుగు సినిమాలో తనకు ఛాన్స్ లభించిందని తెలిపింది. ఈశాన్య భారత్ లో పుట్టిన కాయదు లోహర్ పెరిగింది పూణేలో. అయితే ఇప్పటికే అమ్మడు దక్షిణాది చిత్రాలను చుట్టేసింది. ఏ భాషా చిత్రంలో నటించానా ఆ భాషను నేర్చుకోవడానికి కాయదు గట్టిగా ప్రయత్నిస్తుంది. అలా ఇప్పటికే చక్కగా తమిళం మాట్లాడేస్తోంది. తెలుగులో 'అల్లూరి'లో నటించే సమయంలో కాస్తంత మన భాషనూ అర్థం చేసుకునే స్థితికి చేరింది. ఇప్పుడిప్పుడే క్యూట్ క్యూట్‌గా తెలుగు పదాలను పలుకుతోంది. ఇంతకూ విషయం ఏమంటే... విశ్వక్ సేన్ హీరోగా కె.వి. అనుదీప్ దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న 'ఫంకీ' మూవీలో కాయదు ఛాన్స్ దక్కించుకుంది. ఇవాళ సితార ఎంటర్ టైన్ మెంట్ సంస్థలోకి ఏ హీరోయిన్ అయినా అడుగుపెడితే... వాళ్ళ జాతకం మామూలుగా ఉండటం లేదు. వరుసగా అదే బ్యానర్ లో సినిమా ఛాన్సులు దక్కడమే కాదు... కలిసొస్తే... స్టార్ హీరోల పక్కన కూడా అవకాశం లభిస్తుంటుంది. అంత గొప్ప ఛాన్స్ దక్కడం పట్ల కాయదు ఫుల్ ఖుషీలో ఉంది. ఇటీవల విశ్వక్ సేన్ నటించిన 'లైలా' మూవీ విడుదలై ఘోర పరాజయం పాలైంది. దాంతో విశ్వక్ సేన్ కసితో కమ్ బ్యాక్ మూవీ చేయాలనే తలంపుతో ఉన్నాడు. అలానే కె.వి. అనుదీప్ సహకారంతో తెరకెక్కిన ఒకటి రెండు సినిమాలు ఇటీవల ఆశించిన స్థాయిలో ఆడలేకపోయాయి. సో... అనుదీప్ సైతం 'జాతిరత్నాలు , ప్రిన్స్'ను మించిన విజయాన్ని ఈ సారి సాధించాలనే పట్టుదలతో ఉన్నాడు. ఇవన్నీ కూడా కాయదు లోహర్ కు పనికొచ్చే అంశాలే. 'ఫంకీ' మూవీ హిట్ అయితే... వచ్చే యేడాది కాయదు లోహర్ తెలుగులో మరిన్ని అవకాశాలు ఖచ్చితంగా అందుకుంటుంది.



# ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్‌కు కీలక బాధ్యతలు

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
2025 ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ మరోసారి ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. ఈ మేరకు కేపీతో ఢిల్లీ క్యాపిటల్స్ ఒప్పందం చేసుకుంది. రాబోయే సీజన్‌కు మెంటర్‌గా వ్యవహరిస్తాడని పేర్కొంది. మెంటార్ రోల్‌లో కేపీ ఢిల్లీ జట్టును ముందుండి నడిపించనున్నాడు. ప్రస్తుతం ఢిల్లీ జట్టు హెడ్‌కోచ్‌గా హేమంగ్ బదానీ, అసిస్టెంట్ కోచ్‌గా మాథ్యూ మాట్, బౌలింగ్ కోచ్‌గా మునాఫ్ పటేల్, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వేణుగోపాలరావు పని చేస్తున్నాడు. వీరందరితో కలిసి ఢిల్లీ క్యాపిటల్స్ గెలుపు కోసం కేపీ వ్యూహాలు రచించనున్నాడు. గతంలో కేపీ తరఫున ఆటగాడిగా బరిలోకి దిగి దుమ్ము రేపాడు ఈ ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్. ఆ తర్వాత కొద్దిరోజులు కామెంటేటర్‌గా అలరించాడు. గతంలో ఎప్పుడూ కోచింగ్ రోల్‌లో మాత్రం కనిపించలేదు. తొలిసారిగా కోచింగ్ టీమ్‌లో చేరనున్నాడు.కేపీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్ల తరఫున ఆడాడు. మొదట ఢిల్లీ డేర్ డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, డెక్కన్ చార్జెస్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రైజింగ్ పుణే సూపర్‌జెయింట్స్ తరఫున ఐపీఎల్ ఆడాడు. ఇదిలా ఉండగా.. ఐపీఎల్ ఈ ఏడాది మార్చి 22న మొదలుకానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఐపీఎల్ 18వ సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ విడుద లచేసింది. ఢిల్లీ క్యాపిట్స్ జట్టు తొలి మ్యాచ్‌ను మార్చి 24న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనున్నది. ప్రస్తుతం ఢిల్లీ జట్టు యాజమాన్యం కెప్టెన్‌ను నియమించే పనిలో పడింది. గత సీజన్‌లో కెప్టెన్‌గా వ్యవహరించిన రిషబ్ పంత్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా పంత్ స్థానంలో బాధ్యతలు ఎవరికి అప్పగించాలని చూస్తున్నది. అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్ కెప్టెన్ రేసులో ముందువరుసలో ఉన్నారు.



# పాకిస్థాన్ వర్సెస్ బంగ్లాదేశ్ మ్యాచ్ రద్దు..



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా రావల్పిండిలో ఇవాళ జరగాల్సిన గ్రూప్ ఏ మ్యాచ్ వర్షం వల్ల రద్దు అయ్యింది. ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో రెండు జట్లు చెరో పాయింట్ లభించింది. ఆతిథ్యదేశం పాకిస్థాన్ గ్రూపులో ఒక పాయింట్‌తో నాలుగవ స్థానంలో నిలిచింది. ఒక్క మ్యాచ్ కూడా నెగ్గకుండానే టోర్నీ నుంచి పాక్ నిష్క్రమించింది.న్యూజిలాండ్, ఇండియా చేతిలో ఓడిన పాక్ జట్టు.. తన చివరి మ్యాచ్‌లో సత్తా చాటనుకున్నది. కానీ వర్షం వల్ల ఆ అవకాశం దక్కలేదు. 2017లో చాంపియన్స్ ట్రోఫీ గెలిచి, ఈ సారి డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు టోర్నీలో చేదు అనుభవం మిగిలింది. పాకిస్థాన్ కన్నా ఉత్తమ నెట్ రన్‌రేట్ కలిగి ఉన్న బంగ్లాదేశ్ జట్టు గ్రూప్ ఏలో మూడవ స్థానంలో నిలిచింది.రావల్పిండిలో బుధవారం రాత్రి మొత్తం వర్షం కురిసింది. దీంతో మైదానం చిత్తడిగానే ఉన్నది. పలుమార్లు ఇవాళ అంపైర్లు .. పిచ్‌ను పరిశీలించినా.. ఆటకు అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. గ్రూపు ఏ నుంచి న్యూజిలాండ్, ఇండియా జట్లు సెమీఫైనల్లోకి ప్రవేశించాయి. ఆటగాళ్లలో అనుభవం లేకపోవడం వల్లే టోర్నీ నుంచి పాకిస్థాన్ త్వరగా నిష్క్రమించినట్లు తాత్కాలిక చీఫ్ సెలెక్టర్ అకీబ్ జావెద్ తెలిపారు. చాంపియన్స్ ట్రోఫీ గ్రూపు బీ నుంచి ఇంగ్లండ్ జట్టు ఔట్ అయ్యింది. అయితే సెమీస్‌లోకి వెళ్లేందుకు ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, సౌత్ ఆఫ్రికా పోటీపడుతున్నాయి.

# ధోనీకి ఇదే చివరి ఐపీఎల్..?

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ చెన్నైకి చేరుకున్నాడు. మార్చిలో మొదలవనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 కోసం డెన్‌కు చేరుకున్నాడని ఫ్రాంచైజీ పేర్కొంది. అయితే, ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ అనే చర్చ సాగుతున్నది. ఈ విషయంలో మాజీ కెప్టెన్ సైతం క్లారిటీ ఇచ్చాడని పలువురు అభిమానులు పేర్కొంటున్నారు. ధోనీ తాను వేసుకున్న టీ షర్ట్‌తోనే.. తనకు ఇదే ఆఖరి ఐపీఎల్ అనే సందేశం ఇచ్చినట్లుగా పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ఐపీఎల్ కోసం చెన్నైకి ధోనీ చేరుకున్నాడు. పటిష్ట భద్రత మధ్య విమానాశ్రయంలో నుంచి వస్తుండగా.. అందరి దృష్టి ధోనీ వేసుకున్న టీ షర్ట్‌పై ఉంది. ఆ టీ షర్ట్‌పై ఉన్న డిజైన్‌లో మోర్స్ కోడ్ ఉందని.. దానికి 'చివరిసారి' అని అర్థం చెబుతూ.. ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ అంటూ సోషల్ మీడియాలో హాట్ చర్చ సాగుతున్నది.ఇదిలా ఉండగా.. ఇటీవల జియో హాట్‌స్టార్‌లో నటుడు సన్నీ డియోల్‌తో కలిసి చాంపియన్స్ ట్రోఫీలో భారత్-పాక్ మ్యాచ్‌ను చూశాడు. అంతకు ముందు సంజు సామ్సన్‌తో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఫిట్‌గా ఉండేందుకు.. రెండు నెలల ఐపీఎల్‌కు కోసం సిద్ధంగా ఉండేందుకు చాలా కష్టపడాల్సి ఉంటుందని ధోనీ పేర్కొన్నాడు. తాను సంవత్సరానికి కొన్ని నెలలు మాత్రమే ఆడుతానని.. కానీ, తొలి సారి ఎలాగైతో ఆడానో.. అదే తరహాలోనే ఆస్వాదించాలనుకుంటున్నానని చెప్పాడు. గత ఆరు నుంచి ఎనిమిది నెలలు కష్టపడాల్సి ఉంటుందని.. ఎందుకంటే ఐపీఎల్ అత్యంత క్లిష్టమైన టోర్నీల్లో ఒకటని పేర్కొన్నాడు. మీ వయసు ఎంత అని ఎవరూ పట్టించుకోరని.. మీ వయసు ఎంత అయినా.. లీగ్‌లో స్థాయి తగ్గకూడదని.. అందుకే తన శారీరక, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుచుకునేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. దేశం తరఫున ఆడడం తన కెరీర్‌లో ప్రేరణ అని పేర్కొన్నాడు. తాను పెద్దగా క్రికెట్‌కు గుర్తింపు లేని రాష్ట్రం నుంచి వచ్చానని.. తనకు ఒకసారి అవకాశం వచ్చినప్పుడు.. దేశానికి ప్రాతినిథ్యం వహించినప్పుడు తనకు గొప్ప గౌరవంగా అనిపించిందని ధోనీ పేర్కొన్నాడు. తనకు అవకాశం వచ్చిన తర్వాత మ్యాచ్‌లో గెలవడానికి ప్రయత్నిస్తున్న గెలిచే జట్టులో భాగం కావాలని కోరుకున్నానని.. అది పెద్ద టోర్నీ అయినా.. ద్వైపాక్షిక సిరీస్ అయినా.. మేము ఓ జట్టుగా గెవడానికి ప్రయత్నించామని చెప్పాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యానని.. కానీ క్రికెట్‌పై ప్రేమ ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందని ధోనీ వివరించాడు.





## టీమిండియా భారీ విరాళం..

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
టీమిండియా మరోమారు మంచి మనసును చాటుకుంది. గొప్ప పని కోసం భారీ విరాళం ప్రకటించింది. దక్షిణాసియా బాగు కోసం బ్రిటీష్ ఆసియా ట్రస్ట్ అనే సంస్థతో కలసి నడిచేందుకు సిద్ధమైంది. అయితే టీమిండియా అంటే రోహిత్ సేన అని పొరబడే అవకాశం ఉంది. సౌత్ ఏషియా డెవలప్‌మెంట్ కోసం ముందుకొచ్చారు భారత దిగ్గజ క్రికెటర్లు. సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్, యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ వంటి లెజెండరీ క్రికెటర్స్ బ్రిటీష్ ఆసియా ట్రస్ట్‌తో చేతులు కలిపారు. ఆ రీజియన్‌లోని ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ముందుకొచ్చారు.సచిన్, యువీ, పఠాన్ బ్రదర్స్ లాంటి మాజీ క్రికెటర్లంతా కలసి ఇప్పుడు ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో ఆడుతున్నారు. ఇండియా మాస్టర్స్ జట్టు తరఫున బరిలోకి దిగి ప్రత్యర్థుల భరతం పడుతున్నారు. వయసు మీద పడినా అదే జోరుతో టోర్నీలో హోరెత్తిస్తున్నారు. తాజాగా బ్రిటీష్ ఆసియా ట్రస్ట్‌తో ఇండియా మాస్టర్స్ టీమ్ చేతులు కలిపింది. ఆ ట్రస్ట్‌ను చారిటీ పార్ట్‌నర్‌గా ఎంచుకుంది. తద్వారా దక్షిణాసియా ప్రాంతంలో విద్య, జీవనం, బాలల రక్షణ, మానసిక ఆరోగ్యం, ప్రకృతి సంరక్షణ కోసం ఇండియా మాస్టర్స్ టీమ్ వర్క్ చేయనుంది.ఫండ్ రైజింగ్‌తో బ్రిటిష్ ఆసియా ట్రస్ట్‌కు సాయం అందించనున్నారు దిగ్గజ ఆటగాళ్లు. ఇండియా మాస్టర్స్ టీమ్‌కు చారిటీ పార్ట్‌నర్‌గా ఎంపికవడం గౌరవంగా భావిస్తున్నామని ఆ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హితన్ మెహతా అన్నారు. స్టార్ క్రికెటర్ల అండతో మరింత మంది విద్యార్థులు, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు. కాగా, భారత మాజీ ఆటగాళ్లు చేసిన పనిని నెటిజన్స్ మెచ్చుకుంటున్నారు. ఫండ్ రైజింగ్ కోసం ముందుకు రావడం, విద్యార్థులతో పాటు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు శ్రీకారం చుట్టడం నిజంగా అభినందనీయమని అంటున్నారు.

## టీమిండియాపై కుట్రకు ప్లాన్..?

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
చాంపియన్స్ ట్రోఫీ ఊహించని మలుపులు తిరుగుతోంది. టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్ సెమీస్ రేసు నుంచి తప్పుకుంది. ఫేవరెట్స్‌లో ఒకటిగా బరిలోకి దిగిన ఇంగ్లండ్ కూడా గ్రూప్ స్టేజ్ నుంచే ఇంటిదారి పట్టింది.ఒకరి బాగు కోసం ఆలోచిస్తే మనకూ మంచే జరుగుతుంది. ఒకరికి చెడు జరగాలని తలచితే మనకూ అదే జరుగుతుందని పెద్దలు అంటుంటారు. స్వార్థం, ఈర్ష్య, ద్వేషం, అసూయతో కుట్ర పన్నితే ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరిస్తుంటారు. ఈ మాటలు సరిగ్గా ఇంగ్లండ్ జట్టుకు సూట్ అవుతాయి. టీమిండియాపై ఆ జట్టు పన్నిన కుట్రలు భగ్నమవడమే కాదు.. వాళ్లకే రివర్స్‌లో ఊహించని షాక్ తగిలింది. భారత్ మీద ఏడుస్తూ వచ్చిన ఇంగ్లీష్ టీమ్ మరోమారు ప్రతిష్టాత్మక ఐసీసీ టోర్నమెంట్ నుంచి గ్రూప్ స్టేజ్‌లోనే ఇంటిదారి పట్టింది. అసలు.. ఇంగ్లండ్ పన్నిన కుట్ర ఏంటి? టీమిండియాను ఏ విషయంలో ఇబ్బంది పెట్టారు? అనేది ఇప్పుడు చూద్దాం..చాంపియన్స్ ట్రోఫీ మొదలైనప్పటి నుంచి టీమిండియాపై ఏడుస్తోంది ఇంగ్లండ్. భారత్ మ్యాచులన్నీ దుబాయ్‌లోనే జరగడం వల్ల ఆ టీమ్‌కు మిగతా జట్ల కంటే అదనపు ప్రయోజనం కలుగుతోందంటూ ఇంగ్లండ్ సీనియర్లు నాసిర్ హుస్సేన్, మైకేల్ వాన్ వంటి ప్రముఖులు విమర్శలు ఎక్కుపెట్టారు. ఒకే గ్రౌండ్‌లో ఆడటం వల్ల ప్రయాణ భారం లేకపోవడం, పిచ్‌తో పాటు కండీషన్స్‌కు ఈజీగా అలవాటు పడటం టీమిండియాకు అనుకూలమంటూ చెప్పుకొచ్చారు. క్రికెట్‌పై భారత్ పెత్తనం నడుస్తోందని.. ఇతర జట్లకు లేని బెనిఫిట్స్ రోహిత్ సేనకు ఎందుకంటూ అభ్యంతరాలు వ్యక్తం చేశారు.వాన్, హుస్సేన్‌కు తోడుగా ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ లాంటి వాళ్లు కూడా భారత్‌పై విషంగక్కారు. టీమిండియా కప్పు గెలవొద్దనో ఏమో వరుసగా విమర్శలు ఎక్కుపెడుతూ రెచ్చగొడుతూ వచ్చారు. అయితే ఇప్పుడు అదే ఇంగ్లండ్ టీమ్‌కు రివర్స్ అయింది. ఆ జట్టు వరుసగా ఆసీస్, ఆఫ్ఘానిస్థాన్ చేతుల్లో ఓడి ఇంటిదారి పట్టింది. సెమీస్ లేదా ఫైనల్స్‌లో భారత్ చేతుల్లో దుబాయ్ వేదికగా ఓడి ఉంటే కొత్త కుట్రకు తెరదీసే అవకాశం ఉండేది. కానీ చిన్న జట్టయిన ఆఫ్ఘాన్ చేతుల్లో ఓడటంతో ఇంగ్లండ్‌కు ఇప్పుడు తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కావడం లేదు.భారత్ మీద ఇంగ్లండ్, ఆసీస్ లాంటి పలు దేశాలు దుమ్మెత్తిపోయడం సరైనదేనా అనే అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in